

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



మంగళవారం, 09 జూలై 2024


## పర్యావరణహితంగా ఉత్సవాలు చేసుకొంటే మేలు



* వినాయక చవితికి మట్టి వినాయకులను పూజించేలా ప్రజలకు అవగాహన
* ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలపై వరుసగా సమీక్షలు చేస్తూ ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు నిర్మాణాత్మక సూచనలు, అందుకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, వివిధ వర్గాల ప్రజల నుంచి పలు సూచనలు, అభిప్రాయాలూ శ్రీ పవన్ కళ్యాణ్ గారి కార్యాలయానికి అందుతున్నాయి. తమ అనుభవాలను తెలియచేస్తూ నివేదికలు పంపిస్తున్నారు. ఆదివారం మంగళగిరిలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి నివాసంలో ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, పర్యావరణ ప్రేమికుడు శ్రీ విజయ రామ్ కలిశారు. పర్యావరణానికి హాని చేయని విధంగా వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిల్లై సాంబ తదితర బియ్యం రకాలను చూపించారు.

* పిఠాపురం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా...

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పర్యావరణహితమైన వస్తువుల వాడకాన్ని మన వేడుకలు, ఉత్సవాల్లో వాడితే మేలు కలుగుతుంది. వినాయక చవితి రాబోతుంది. ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. జల కాలుష్యాన్ని అరికట్టవచ్చు. మట్టి గణపతికి పూజలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలు పూజించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాము. అదే విధంగా దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్ తో చేసిన కవర్లలో అందిస్తున్నారు. బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని పలువురు నిపుణులు సూచించారు. అలాంటి కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడితే వాటి వ్యర్థాల నిర్వహణ కూడా సులభం. వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నాము" అన్నారు.

## రైతు బజార్లలో తగ్గించిన ధరలకు కందిపప్పు, బియ్యం



* ఈ నెల 11 నుంచి ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయాలు
* రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించి గురువారం నుంచి రైతు బజార్లలో విక్రయిస్తారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ప్రకటించారు. విజయవాడలోని సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయంలో హోల్ సేల్ వర్తకులు, మిల్లర్లు, సరఫరాదారులతో శ్రీ మనోహర్ గారు సమావేశమయ్యారు. ధరల స్థిరీకరణ, నియంత్రణ గురించి విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో నిత్యావసర సరకులను ప్రజలకు అందుబాటు ధరల్లో ఉంచడం, వారికి ఉపశమనం కలిగించడం అవసరమని శ్రీ మనోహర్ గారు తెలిపారు. బహిరంగ మార్కెట్లో కిలో రూ.181 ఉన్న కందిపప్పు రూ.160, బియ్యం రూ.52.40 ఉంటే రూ.48కీ, స్టీమ్డ్ బియ్యం రూ.55.85 ఉంటే రూ.49 చొప్పున విక్రయిస్తారు. రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం తగ్గించిన ధరలకు విక్రయించాలని నిర్ణయించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కమిషనర్ శ్రీ సిద్దార్థ్ జైన్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎమ్.డి.శ్రీ వీరపాండ్యన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తా

* పవన్ కళ్యాణ్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
* శాసన మండలి సభ్యునిగా ధ్రువీకరణ పత్రం స్వీకరించిన పి. హరిప్రసాద్



శతఘ్ని న్యూస్: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శాసన మండలి సభ్యులు శ్రీ పి. హరిప్రసాద్ గారు స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమిలో భాగంగా జనసేన తరపున నామినేషన్ దాఖలు చేసిన శ్రీ హరిప్రసాద్ గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రాన్ని స్వీకరించారు. అనంతరం శ్రీ పి. హరిప్రసాద్ గారు మీడియాతో మాట్లాడుతూ "ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం సంతోషంగా ఉంది. శాసన మండలి సభ్యత్వాన్ని బాధ్యతాయుతమైన పదవిగా భావిస్తున్నాను. నా మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఉప ముఖ్యమంత్రి మా పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, జనసేన, టీడీపీ నాయకులకు ధన్యవాదాలు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. శాసన మండలి తొలి సమావేశాల ప్రారంభానికి సమయం ఉన్నందున కౌన్సిల్ సమావేశాలు, ప్రశ్నోత్తరాలు, చర్చ, భవిష్యత్తులో ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశాలపై అధ్యయనం చేయడానికి నాకు ఈ సమయం ఉపయోగపడుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, శ్రీ అమ్మిశెట్టి వాసు, శ్రీ మండలి రాజేష్, శ్రీ చోడిశెట్టి చంద్రశేఖర్, శ్రీ తాడిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 09 జూలై 2024




## వైద్యం అందుబాటులోకి తేవడం అభినందనీయం






శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, పెంటపాడు, వైద్యం ఖరీదుగా మారిన నేటి తరుణంలో అటువంటి వైద్యం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పెంటపాడు మండలం కస్పాపెంటపాడు గ్రామంలో శ్రీ పెంట్లమ్మ వారి ఆలయం వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జితో కలిసి ప్రారంభించి, పెంట్లమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యం చేయించుకోలేని వారు వైద్య శిబిరం వినియోగించుకోవాలని కోరారు. మందులు సైతం ఉచితంగా అందిస్తారన్నారు. ఇటువంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సోమేశ్వరరావు, గంధం సతీష్, పంతం శేఖర్, సురేష్ లకు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి కూటమి పార్టీ శ్రేణులు అంత సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శిబిరం ద్వారా ప్రతి పేదవారికి వైద్యం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీతల సత్యనారాయణ, ఉప సర్పంచ్ శివరామకృష్ణ, తెలుగు యువత తాడేపల్లిగూడెం నియోజకవర్గం గంథం సతీష్, సోమేశ్వరరావు, పంతం శేఖర్, సురేష్, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకటరావు, వర్తనపల్లి కాశి మరియు నియోజకవర్గ ఉమ్మడి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలి




శతఘ్ని న్యూస్: పార్వతీపురం, ఎన్.డి.ఏ కూటమి తరపున అపూర్వమైన గెలుపును సొంతం చేసుకున్న పార్వతీపురం శాసనసభ సభ్యులు బోనెల విజయ్ చంద్ర, బొబ్బిలిలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు నిర్వహిస్తున్న జనసైనికుల నిలయాన్ని సందర్శించి పార్వతీపురం మరియు బొబ్బిలి నియోజకవర్గాలలో జనసేన పార్టీ శ్రేణులు ఎన్నికల్లో పనిచేసిన తీరును మనస్ఫూర్తిగా ప్రశంసించారు. ఇకపై ప్రభుత్వం యొక్క ప్రతీ అడుగులో జనసేన-తెలుగుదేశం మైత్రి కనిపిస్తుందని, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన, బాబు పాలూరు మరియు మనమంతా కలిసి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఒకరికొకరు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని విజయ్ చంద్ర పిలుపునిచ్చారు.

## మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణిని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: సాలూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణిని సాలూరులోని తమ నివాసం వద్ద జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, సాలూరు నియోజకవర్గం పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గేదెల రిషి వర్ధన్, సాలూరు మండలధ్యక్షులు కురుహూరు శివకృష్ణ, పార్వతీపురం నియోజకవర్గం శతగ్ని మెంబర్ పోతల శివ శంకర్ మరియు బొబ్బిలి సోషల్ మీడియా ప్రతినిధి సాయి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ఆర్జీల స్వీకరణ



శతఘ్ని న్యూస్: మంగళగిరి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో వివిధ సమస్యల ఆర్జీలను జనసేన పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ సందు పవన్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) మరియు జనసేన పార్టీ కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్ స్వీకరించడం జరిగింది.

## పేద విద్యార్థులకు బాసటగా నిలవండి - వాసవి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంతో ఎమ్మెల్యే బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, చదువుపై ఆసక్తి ఉండి చదువుకోలేని స్థితిలో ఉన్న పేద విద్యార్థులకు వాసవి విద్యాసంస్థలు బాసటగా నిలవాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లిలోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో మాదిరిగా తనకు ఎవరూ కమిషన్లు ఇవ్వాల్సిన అవసరం లేదని సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే కార్యక్రమాలకు సహకరిస్తే సరిపోతుందన్నారు. ఇప్పటికే తాడేపల్లిగూడెంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని, త్వరలో మనసులమ్మ జాతర వేడుకల నిర్వహణకు సమయతమవుతున్నామన్నారు. వీటితోపాటు మరిన్ని కార్యక్రమాలు మీ ప్రోత్సాహంతో చేసేందుకు చూస్తున్నామని ఆ కార్యక్రమాలకు తాను కూడా ఒక దాతల వ్యవహరిస్తాను తప్ప అధికారం ఉంది కదా అని సంక్షేమాన్ని విస్మరించే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ, కార్యదర్శి చలంచర్ల సుబ్బారావు, ప్రిన్సిపల్ రత్నాకర్ రావుతో పాటు డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.






SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 09 జూలై 2024




## ఆత్మీయ-అభినందన సభ

శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక తపోవనం కూడలిలో టీడీపీ నాయకులు బళ్ళారి సుధాకర్, జనసేన నాయకులు రాపా ధనుంజయ, జక్కిరెడ్డి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆత్మీయ, అభినందనసభలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మి నారాయణని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, రాయలసీమ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మరియు జనసేన-టిడిపి-బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్టూడెంట్ కిట్స్ పంపిణీ

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమం చేయడంలో భాగంగా సోమవారం చీపురుపల్లి స్థానిక పోలీస్ లైన్ లో ఉన్న ఎంపీపీ పాఠశాల నందు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు స్టూడెంట్స్ కిట్స్ ను స్థానిక జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకురాలు సబ్బి సోనియా చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన విసినిగిరి అపరిశుభ్రంగా ఉన్నటువంటి పాఠశాల పరిసరాలను పరిశుభ్రత చేయించవలసిందిగా స్థానిక శానిటేషన్ ఇన్స్పెక్టర్ వారికి తెలియజేయడం జరిగింది.



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపట బహుకరణ





శతఘ్ని న్యూస్: ఆత్మకూరు నియోజకవర్గం, సంఘం మండల హెడ్ క్వార్టర్స్ అయినటువంటి తాసిల్దార్ ఆఫీస్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయం నందు ఈ రెండు కార్యాలయంలో ఆత్మకూరు నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచనల మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు & ఆత్మకూరు నియోజవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటం ఎమ్మార్వో, ఎంపిడిఓ కార్యాలయం నందు ఉంచే విధంగా చిత్రపటాఅను అధికారులకు ఇవ్వడం జరిగినది. ఈ కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు తీర్చే విధంగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోజనసేన పార్టీ సంఘం మండల నాయకులు, సంఘం మండల చిరంజీవి యువత అధ్యక్షుడు అత్తిపాటి కృష్ణమోహన్, సంఘం మండల జనసేన పార్టీ నాయకులు యామల రాజా, ఉడహౌస్ పేట జనసేన పార్టీ నాయకులు కిషోర్, జనసేన పార్టీ సంఘం మండల నాయకులు షేక్ జబాన్ బాషా, గాంధీ జన సంఘం జనసేన పార్టీ నాయకులు వినయ్, వెంకటేష్, తరుణవాయి జనసేన పార్టీ నాయకులు నాని, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నరవలో ఆత్మీయ సమావేశం





శతఘ్ని న్యూస్: పెందుర్తి నియోజకవర్గం, 88 వార్డ్, వెద్దుళ్ల నరవ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న 88 వార్డ్ అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ కూటమి గణ విజయానికి సహకరించి ఎలక్షన్ టైంలో నిర్విరామంగా పనిచేసిన జనసేన పార్టీ సభ్యులను అభినందిస్తూ, తెలుగుదేశం పార్టీ మరియు బిజెపి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ స్థానిక సమస్యలపై చర్చించడం జరిగింది. గత 5 సంవత్సరాల వైసిపి పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధి ప్రజల యొక్క ఉన్నతి వెనకబడటానికి గురైందని, మన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి కొన్ని సంవత్సరాలు టైం పడుతుందని మనందరం కూడా పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై జనసేన పార్టీని అభివృద్ధి చేస్తూ, ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని సమస్యల పరిష్కారానికి మన ప్రజాప్రతినిధులతో మాట్లాడి అధికారులతో చర్చించి మనకు ఇంత ఘనవిజయాన్ని ఇచ్చిన ప్రజలకు బాధ్యతగా వారి యొక్క ప్రతి సమస్యపై మనము స్పందించాలని, స్థానికంగా మనకు ఏమైనా సమస్యలు ఉంటే నా దగ్గరకు తీసుకొని వచ్చినట్లయితే మనందరం కూర్చొని ఆ సమస్యలను మన పార్టీ పెద్దల వద్దకు తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని ముఖ్యంగా మన గ్రామ అభివృద్ధి, మన వార్డు అభివృద్ధి, మన నియోజకవర్గ అభివృద్ధిలో మనం క్రియాశీలకంగా పనిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్వసిద్ధిరాజు, నూకరాజు, శ్రీను, కార్తీక్, మరియు వార్డు నాయకులు చందక చిన్నారావు, బలిరెడ్డి ప్రసాద్, లింగం వాసు, ప్రవీణ్, అశోక్, చలం, గవర శ్రీను పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అభినందన సన్మానం



శతఘ్ని న్యూస్: మదనపల్లి పట్టణం, కురవంక నందు మదనపల్లి శాసనసభ్యులుగా షాజహాన్ బాషా ఎన్నికైన సందర్భంగా వారికి కురువంక పంచాయతీ ప్రజలు, తెలుగుదేశం నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ఈ కార్యక్రమంలోనే ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం చేసిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో నా సేనకోసం నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి దారం అనిత, మదనపల్లె జనసేన నాయకులు శ్రీ రామ రామాంజనేయలు, జనసేన సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షుడు వెంకటేష్, రామచంద్ర మరియు జనసేన-టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్


శతఘ్ని న్యూస్: రాజోలు, రామేశ్వరం గ్రామానికి చెందిన జనసైనికుడు పెద్దిరెడ్డి రాజునాయుడు శ్రీమతి విజయ దంపతుల కుమారుడు నాగ తరుణ్ పుట్టినరోజు సందర్భంగా వారు ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా గొంది దుర్గమ్మగుడి ప్రాంత ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతుంటే జనసేనపార్టీ అద్వర్యంలో ఉచిత త్రాగునీరు అందించడం జరిగిందని రాజోలు జనసేన నాయకులు మరియు జనసేనపార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగభూషణం తెలిపారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 09 జూలై 2024







## కొనతాలపల్లిలో జనసేన పార్టీ జెండా దిమ్మ ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం, వీర్లపాడు మండలం, కొనతాలపల్లి గ్రామంలో జనసేన పార్టీ నూతన జెండా దిమ్మ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది.

జనసేన పార్టీ జెండా దిమ్మ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొనతాలపల్లి గ్రామంలోని జనసైనికులు భారీ ర్యాలీ నిర్వహించి రమాదేవికి ఘనస్వాగతం పలికారు. ఈ ఆవిష్కరణకు నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి ఆహ్వానం మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకులు జనసైనికులు కార్యకర్తలు వీర మహిళలు అందరూ ఐక్యమత్యంగా కలిసి గ్రామ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషిచేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు, ఈ కార్యక్రమానికి నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించిన శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవికి మరియు నందిగామ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి నాయకులకి ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలియజేశారు. జనసేన పార్టీ జెండా దిమ్మెను వారి గ్రామంలో తంబళ్లపల్లి రమాదేవి అమృత హస్తాలతో ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని గ్రామంలోని ప్రజలు మరియు జనసేన శ్రేణులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, టీడీపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఫొటోల బహుకరణ



శతఘ్ని న్యూస్: విజయనగరం, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక 15 వ వార్డ్ లో గల సచివాలయంలో జనసేన పార్టీ వార్డ్ ఇంచార్జ్ ఎంటి రాజేష్, పార్టీ నాయకులు మేడేపల్లి పవన్ కుమార్, ఎంటి సురేష్, తెరుకోటి మధు, ఇమ్రాన్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఫోటోలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి వార్డ్ ఇంచార్జ్, చోడుపల్లి రామారావు, పిన్నింటి శ్రీను, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


## పి.హరి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపిన తిరుపతి సురేష్ దంపతులు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, శాసనమండలి సభ్యునిగా ధ్రువీకరణ పత్రం స్వీకరించిన పి.హరి ప్రసాద్ ని జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ కో–ఆర్డినేటర్ తిరుపతి సురేష్ 42 డివిజన్ జనసేన పార్టీ అద్యక్షురాలు తిరుపతి అనూష కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీనాయకులు దాసి రామ్మోహన్, జగన్, సుదాబత్తుల సూరిబాబు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీలో శాశ్వత ఉద్యోగాలతో భర్తీ చేయవలెనని వాసగిరి మణికంఠకు వినతి

శతఘ్ని న్యూస్: గుంతకల్, ఏపిటిఏటియు గుంతకల్ ప్రతినిధులు గుంతకల్ నియోజకవర్గ జనసేన పార్టి సమన్వయబాద్యులు వాసగిరి మణికంఠను ఆయన స్వగృహంలో కలిసి గతంలో ఐటిఐ విద్యార్హతతో ఏపీఎస్ఆర్టీసీ నందు 1961 ఆక్ట్ అప్రెంటిస్ శిక్షణ పూర్తి చేసుకున్న మేము. ప్రస్తుతము ఉద్యోగ ఉపాధి లేక జీవనం దుర్భరంగా మారింది. గత ప్రభుత్వాలు ఏపీఎస్ఆర్టీసీ గ్యారేజ్ నందు ఉద్యోగాల భర్తీ చేయడం లేదు, డైరెక్టు రిక్రూట్మెంట్ విధానం ద్వారా ఉద్యోగాల నియామకం జరగలేదు, గ్యారేజీలో ప్రస్తుత ఖాళీలు మెకానిక్, కోచ్, బిల్డర్, హమ్మర్ మరియు ఇతర అప్రెంటిస్ ఉద్యోగాలు డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానం ద్వారా భర్తీ జరగలేదు. ఏపిటిఏటియు సభ్యులందరికీ గత 14 సంవత్సరముల నుండి ఇప్పటివరకు వయోపరమితి పెరిగిపోయింది కానీ శాశ్వత ఉద్యోగాలు లేక జీవనం చాలా కష్ట సాధ్యమైనది. కావున మాతోపాటు రాష్ట్రమంతటా కూడా అనేకమంది ఏపీఎస్ఆర్టీసీలో అప్రెంటిస్ చేసి సరైన ఉపాధి దొరకక లేబర్ పనులు చేస్తున్నారు. ఏపీఎస్ఆర్టీసీలో అప్రెంటిస్ చేసినవారికి ఆర్టీసీలో శాశ్వత ఉద్యోగాలతో భర్తీ చేయవలెనని మీ ద్వారా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మా యొక్క సమస్యలను తెలపాలని విన్నవించారు. అనంతరం వాసగిరి మణికంఠ కార్మికులతో మాట్లాడుతూ గతంలో కూడా మా నాయకుడు పవన్ కళ్యాణ్ మీ సమస్యల పట్ల స్పందించి గత ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించారు. కావున మీరు అధైర్య పడాల్సిన పనిలేదు కచ్చితంగా మా నాయకుని దృష్టికి మీ సమస్యను మరొక్కసారి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటిఏటియు ప్రతినిధులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ సుకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చబాల రామకృష్ణ, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి జె.రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఒక్కరోజు..రికార్డు బ్రేక్



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, కరప, ఒకే ఒక్కరోజు రికార్డు బ్రేక్ లో బాకీలు వసూలు అయ్యాయి. గతంలో పనిచేసిన పంచాయతీ పాలకవర్గాలు, ఈ.ఓ.ఆర్.డి, డి.ఎల్.పి.ఓ, డీపిఓ ఎవరూ పట్టించుకోలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. జనసైనికులు బాధ్యత తీసుకున్నారు. తమ కర్తవ్యం తాము నిర్వర్తించారు. మండల కేంద్రం కరప మేజర్ పంచాయతీ గతంలో ఆస్తిపన్ను, కుళాయి పన్ను వసూలు చేయలేదు. అయితే ఈ గ్రామ శివారుగా ఉన్న పేపకాయలపాలెంలో సోమవారం కరప మండల సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో కలసి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్ ప్రతి ఇంటికి వెళ్లారు. పంచాయతీ సేవలు పొందుతున్నాం, మంచినీరు తాగుతున్నాం, మనం చెల్లించాల్సిన బకాయిలు చెల్లిద్దాం అంటూ గంగాధర్ బృందం తెలియచేసింది. దీంతో గ్రామస్తులు ముందుకొచ్చి బకాయిలు చెల్లించేశారు. ఒక్కరోజే రూపాయలు 80 వేలు వసూలు అయ్యాయి. కరప పంచాయితీ గతంలో 45 వేలు వసూలు చేసి ఘనత సాధించింది. ఇపుడు జనసేన సహకారంతో 80 వేలు రికార్డు వసూలు నమోదైంది.

## ఎంపి గంటి హరీష్ మాధుర్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసైనికులు



శతఘ్ని న్యూస్: అమలాపురం నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ ఉప్పలగుప్తం మండల అధ్యక్షుడు ఆకుల సూర్యనారాయణమూర్తి, రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు, నిమ్మకాయల రాజేష్, నూకల రాజా, బెండ సతీష్, తదితర జనసైనికులు మర్యాదపూర్వకంగా విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


మంగళవారం, 09 జూలై 2024

## హమాలీ కాలనీలో జరిగిన సమావేశంలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గం 1 వ డివిజన్ పరిధిలోని కొమడవోలు హమాలీ కాలనీలో కాలనీ అభివృద్ధికి సంబంధించి సమావేశాన్ని సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరులో ఉన్న 2 వ డివిజన్ నుండి 50 డివిజన్లు ఒకెత్తయితే 1 వ డివిజన్ హమాలీ కాలనీ మాత్రం ఒకెత్తని, ఇక్కడ కార్మిక నాయకులు, హమాలీ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని, ఇక్కడ జరిగే ప్రతి ఒక్క సమస్యని వాళ్ళే సామరస్యంగా పరిష్కరిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కాలనీ కు కావాల్సిన మౌళిక సదుపాయాలు, అభివృద్ధికి అన్ని రకాలుగా నేను సహకరిస్తానని ఈ విధంగా వారికి తెలియజేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు నాయకులు యర్రా శ్రీనివాసరావు, బి.వెంకట్రావు, భారీ సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఇమ్మడి కాశీనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టీచర్స్ యూనియన్



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన టీచర్స్ యూనియన్ వారు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి చిత్రపటాల ఏర్పాటు



శతఘ్ని న్యూస్: నంద్యాల పట్టణంలో జనసైనికుల ఆహ్వానం మేరకు నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్, దండు మురళి, గురు 41 వ వార్డు సచివాలయం చేరుకొని సిబ్బందితో జనసైనికులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను సచివాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.

## చింతలమోరి గ్రామంలో గ్రామసభ

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, చింతలమోరి గ్రామంలో గ్రామసభ కార్యక్రమం గ్రామ సర్పంచ్ డాక్టర్ రాపాక రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజోలు శాసనసభ్యులు దేవ వర ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సభలో ముఖ్యంగా గ్రామంలోని మంచినీటి సమస్య, విద్యుత్తు సమస్య, రోడ్ల సమస్యలను స్థానిక సర్పంచ్ డా.రమేష్ బాబు రాజోలు శాసనసభ్యులు దేవ వర ప్రసాద్ కి వినతి పత్రాన్ని అందచేశారు అనంతరం దేవా వర ప్రసాద్ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రధాన సమస్య అయినటువంటి మంచినీటి గురించి గ్రామస్తులకు వివరించి గ్రామ ప్రజలని సమస్యలు అడిగి ఎండిఏ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి దిరిసాల బాలాజీ, మండల ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి రాము, మల్కిపురం మండల అధ్యక్షులు మల్లెపూడి సత్తిబాబు, జనసేన నాయకులు రావూరి నాగు, బర్రె శ్రీను, ఉండపల్లి అంజి, చింతలమోరి జనసేన గ్రామశాఖ అధ్యక్షులు ఓగురి మనోహర్, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు చెవ్వాకుల వెంకటరత్నం, పంచాయితీ సెక్రెటరీ మరియు వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



## శ్రీవాణి ట్రస్ట్ లో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోండి: కిరణ్ రాయల్



శతఘ్ని న్యూస్: తిరుమలలో విచ్చలవిడిగా దర్శనాలను వాడుకున్న వైసీపీ మాజీ మంత్రులపై, శ్రీవాణి ట్రస్ట్ లో జరిగిన అవినీతిపై స్టేట్ విజిలెన్స్ స్పెషల్ ఆఫీసర్ ఎస్పీ షరీఫ్ కరిముల్లాకి సోమవారం జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. తిరుమలలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గతంలో తిరుమలలో జరుగుతున్న అవినీతి అక్రమాలను కట్టడి చేస్తామన్నారని గుర్తు చేశారు. వీటన్నిటిపై విచారణ చేసి దోషులను శిక్షించాలని ఆ పార్టీ నేతలతో కలిసి తిరుపతి జనసేన పార్టీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ పిఏసి కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, సుమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఈవోని మర్యాదపూర్వకంగా కలిసిన కిరణ్ రాయల్



శతఘ్ని న్యూస్: తిరుపతి, టీటీడీ కొత్త ఈవో శ్యామలరావును సోమవారం జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమలలో మఠాల పేరుతో జరుగుతున్న అవినీతి, అధికారులు అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్న అంశాలపై, మాజీ మంత్రుల టికెట్ల కుంభకోణంపై ఫిర్యాదు చేసి గతంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టీటీడీని ప్రక్షాళన చేస్తామన్న మాటను గుర్తు చేసి, తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని కిరణ్ రాయల్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన జనసేన రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు ఆకే పాటి సుభాషిని, సుమన్ బాబు, రుద్ర కిషోర్, దుర్గ, పురుషోత్తం, సాయి, లోకేష్, భాను, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని జనసేన వినతి




శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, పీలేరు డిపో నుండి టి. సుండుపల్లి, సానిపాయి మీదుగా రాజంపేట వరకు ఆ రహదారిపై ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అక్కడ పరిసర ప్రాంతాల ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులు సౌకర్యార్థం కోసం ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుటకు పీలేరు డిపో అసిస్టెంట్ మేనేజర్ సుబ్బమ్మకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ మీ యొక్క చొరవతో ఆ లైన్ లో బస్సు సర్వీసులను నడిపించాలని వినతిపత్రంలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల జనసేన ఉపాధ్యక్షులు గురుమోహన్, మండల జనసేన కార్యదర్శి రాజేష్, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామశ్రీనివాస్, రైతు మిత్ర సేవా సంఘం అధ్యక్షులు సుబ్బరామరాజు, మాజీ సొసైటీ మెంబర్ దొరస్వామి నాయుడు, ఎన్ జి ఓ వెంకటరమణ, చందు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 09 జూలై 2024




## లోకల్ బడ్డీ లాంచ్ చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో "లోకల్ బడ్డీ" అనే హైపర్ లోకల్ సర్వీస్ అనే స్టార్ట్ అప్ ను నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ చే లాంచ్ చేయబడింది. కళాశాల పూర్వ విద్యార్థిని జ్యోత్స్న ఆలోచనే ఈ లోకల్ బడ్డీ. జ్యోత్స్న ఐ యూ థింక్ అనే సంస్థ స్థాపించి, ఇప్పటి వరకు 300+ ఇన్నోవేటర్స్ కి ప్లాట్ఫారం కలిపించారు. నాయకర్ మాట్లాడుతూ, యువత ఇన్నోవేటివ్ గా ఆలోచించాలి అని, స్టార్టప్ ఫర్మ్స్ ని సొంతంగా మొదలు పెట్టి, ఉద్యోగాలను సృష్టించాలి అన్నారు, అలానే ప్రభుత్వ పథకాలు స్టార్టప్ ఇండియా, ఎం.ఎస్.ఎం.ఈ లాంటి ద్వారా ఫండ్స్ కి అప్లై చేసి, సంస్థలు స్థాపించాలి అన్నారు. దేశ భవిష్యత్తుకి యువత ఇన్నోవేటివ్ ఆలోచనలు ఎంతో ముఖ్యం అని పేర్కొన్నారు. విద్యార్థులు ఆలోచనలు విని, వాటిని ముందుకు తీసుకు వెళ్లేందుకు సపోర్ట్ చేస్తా అన్నారు. చక్కటి ఆలోచనలకు ఆయన సహకారం ఎప్పుడు ఉంటుంది అన్నారు. ఈరోజు లాంచ్ అయిన "లోకల్ బడ్డీ" ఐడియాలజీ ఎంతో మందికి ఉపయోగకరం అన్నారు. ట్యాబ్లెట్స్, కిరాణా లాంటివి ఇంటి వద్దకే డెలివరీ చేయబడతాయి. అలానే లోకల్ గా ఉన్న ఉత్పత్తులను బయట ఊర్లకి ప్రమోట్ చేయడం కూడా వీళ్ల ఆలోచన ఇంకా బాగుంది అని కొనియాడారు. కొత్త తరహా ఆలోచనలకు ఐ యూ థింక్ అనే వేదిక కలిపించిన జ్యోత్స్న కు అభినందనలు తెలియచేసారు. అలానే, నర్సాపురంలో ఇంటర్న్షిప్ ప్రోగ్రాం పూర్తిచేసిన, కె ఎల్ యూనివర్సిటీ హైద్వరాబాద్ నుంచి వచ్చిన విద్యార్థులకు ఇంటర్న్షిప్ సర్టిఫికేట్స్ అందచేశారు. కళాశాల చైర్మన్ కె వి సత్యనారణ మాట్లాడుతూ, విద్యార్థులు కొత్త ఆలోచనలో ముందుకు రావాలని పేర్కొన్నారు. డా చిన్నిమిల్లి సత్యనారాయణ, హుస్సేన్, బొమ్మిడి సునీల్, డైరెక్టర్ శ్రీహరి, ట్రెజరర్ కె స్వామి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా.గోపి చంద్ విద్యార్థునలను ఉద్దేశించి స్టార్టప్స్ మీద అవగాహన తెచ్చుకోవాలి అని సూచించారు. అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గున్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి నాయకర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నియోజకర్గ జనసేన-టిడిపి-బిజేపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షాసమావేశం



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నర్సాపూరం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రభుత్వ హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఈ బి.వి. రమణ, డిఈఈ పి.వెంకటేశ్వరరావు, ఏఈలు ఎం.ఎన్.వి.రవీంద్ర, వి నరేష్, ఈ ఫణీంద్ర మరియు వర్క్ ఇన్స్పెక్టర్స్ కే.రాజు, కే.సత్యనారాయణ,, టి.శ్రీనివాసరావు, ఎమ్.జార్జి, ఆర్.వెంకటేశ్వరరావు, పి.రవికుమార్ తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు ఘనస్వాగతం



శతఘ్ని న్యూస్: రాజంపేట, మొట్టమొదటిసారి రాజంపేటకు వచ్చిన ఎన్డీయే కూటమి పాలకొండ జనసేన ఎమ్మెల్యేకు ఎన్డీయే కూటమి నేతలు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ పాలకొండ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం మహిళా నాయకురాలు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల శ్రీవాణి, రాజంపేట, టి.సుండుపల్లి నందలూరు తదితర మండలాల జనసేన, తెలుగుదేశం శ్రేణులు, నారాయణ, నాజీర్ ఖాన్, మంగిరి రమణయ్య, చంద్రమోహన్, జయరామ్, రాజా, రాణి, సిద్దయ్య, శివ తదితర ఎన్డీయే కూటమి నాయకులు, జనసైనికులు, తెలుగుతమ్ముళ్లు, స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## కూటమి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: తిరుపతిలో కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా సోమవారం 13, 14, 15, 18, 19, 20, 21 వార్డ్ ల క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూటమి గెలుపుకి కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో సంబంధిత క్లస్టర్ ఇన్చార్జిలు, వార్డు అధ్యక్షులు, కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం ఎంపీ మరియు కేంద్ర భారీ పరిశ్రమలు & ఉక్కు శాఖ సహాయ మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మని మర్యాదపూర్వకంగా కలిసి కోటిపల్లి – నరసాపురం రైల్వే లైన్, ఫిషింగ్ హార్బర్ మరియు పలు నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం చర్చించిన నరసాపురం నియోజకవర శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టీడీపీ-బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.



## అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాద బాధితులకు తిరుపతి దంపతుల పరామర్శ





శతఘ్ని న్యూస్: విజయవాడ, జగ్గయ్యపేట మండలంలోని బుదవాడ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలి సుమారు 20 మంది కార్మికులకు గాయాలవడం జరిగింది. గాయపడిన కార్మికులను విజయవాడ జగ్గయ్యపేట ఆస్పత్రులకు తరలించారు. సోమవారం విజయవాడలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎమ్మెల్సీ హరి ప్రసాద్ ఆదేశాలతో జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్, 42వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి సురేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాయపడిన కార్మికులకు అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించడం జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 09 జూలై 2024




## నిరుపేద కుటుంబానికి ఆర్ధికసాయమందించిన జ్యోతుల శ్రీనివాసు



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం, గొల్లప్రోలు మండలం, చేబ్రోలు గ్రామం కాలనీకి చెందిన మొండి శ్రీను ఆటో పైన ఉల్లిపాయలు అమ్ముకొనుచు జీవనోపాధిని కొనసాగిస్తూ ఉండేవారు. అతను నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. మొండి శ్రీను అనారోగ్యం కారణంగా మరణించారు. ప్రదాన సంపాదనపరుడైన మొండి శ్రీనుకి ముగ్గురు ఆడపిల్లలు కావడం వలన, మొండి శ్రీను అకాలంగా మరణించడం వలన వారి కుటుంబం మరింత పేదకుటుంబంగా మారిపోయింది. వారి కుటుంబప రిస్దితిని చేబ్రోలు జనసైనికులు జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసుకు పోన్ ద్వారా సమాచారం అందించారు. జ్యోతుల శ్రీనివాసు వెంటనే స్పందించి చేబ్రోలు జనసేన నాయకులతో కలిసి కాలనీ గల మొండి శ్రీను ఇంటికి వెళ్ళి మొండి శ్రీను కుటుంబాన్ని, భార్య మొండి చంటమ్మ, కుమార్తెలు దేవి, వినోదిని, మల్లికలను జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు పరామర్శించి మొండి శ్రీను మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. అనంతరం ముగ్గురు కుమార్తెలు దేవి,వి నోదిని, మల్లికకు ఆర్ధికసహాయాన్ని అందించి, నెల రోజులకు సరిపడే కిరాణాసామాన్లను చేబ్రోలు గ్రామ జనసేన నాయకులు, జనసైనికుల సమక్షంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతులశ్రీనివాసు మాట్లాడుతూ చదువుకుంటున్న మొండి శ్రీను కుమార్తెలైన వినోదిని మల్లికలకు విద్యకు కావలసిన ఖర్చులను ఆర్థిక సహాయం అందిస్తామని, భవిష్యత్తులో వారికి ఉపాధి అవకాశాలు జనసేనపార్టీ తరుపున కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు వారికి భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు గ్రామ జనసేన నాయకులు ఎలుగుబంటి దొరబాబు, చేదులూరి త్రిమూర్తులు, అల్లం దొరబాబు, సకినాల వీరన్న, బత్తుల రాజు, కర్నీడి వీరబాబు, గొలుసుపూడి ఆనందరావు, దూడల ముద్దులు, ఓరుగంటి రాంబాబు, ఉలవల శీను, సకినాల చక్ర, బద్దిరెడ్డి పూసలు, గంటా గోపి, సకినాల లచ్చబాబు, తోగర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధుని రథయాత్రకు చిల్లపల్లికి ఆహ్వానం




శతఘ్ని న్యూస్: మంగళగిరి, ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జగన్నాథ రథయాత్ర కార్యక్రమం మంగళగిరి కొత్త బస్టాండ్ వద్ద నుంచి ప్రారంభమై తెనాలి ఫ్లైఓవర్ వద్ద ఉన్న బాబూజీ విద్యాలయం వద్ద వరకు జరుగును. ఈ సందర్భంగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుని సోమవారం ఉదయం కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఇస్కాన్ టెంపుల్ వారు అందించడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ తల్లి దర్శనం చేసుకున్న డా.వంపూరు గంగులయ్య






శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య సోమవారం శ్రీశ్రీశ్రీ మోద కొండమ్మ తల్లి దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య మీడియాతో మాట్లాడుతూ, మోద కొండమ్మ జాతర ప్రకృతి అందాలకు ఆలవాలం పాడేరు మన్య ప్రాంతం అని, ఇక్కడ గిరిజనులు ఇలవేల్పు దేవతగా మోదకొండమ్మ పూజలు అందుకుంటుంది అని తెలిపారు. మొదం అంటే సంతోషం. కొండలలో వెలిసిన దేవత కనుక కొండమ్మ అని పిలిచారు అని అన్నారు. అన్ని కోరికలకు మూలమైన సంతోషాన్ని ప్రసాదించడం అమ్మవారి ప్రత్యేకత. ప్రతి ఏటా మే నెలలో అమ్మవారికి మూడు రోజులు పాటు ఉత్సవాలు అంగరంగా వైభవంగా జరుగుతాయి. ఇది రాష్ట్రంలోనే అతి పెద్ద వేడుకగా పేరొందిన గిరిజన జాతర. ఈ జాతరలో గిరిజన సంప్రదాయ నృత్యం థింసా ఒక ప్రత్యేక ఆకర్షణ. ఈ జాతరకు విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల నుండే కాక రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటారు అని, పాడేరు ఇలవేల్పు దైవం శ్రీ మోదకొండమ్మ తల్లి ఆ ఆదిపరాశక్తి జీవిత చరిత్ర 10వ తరగతి పాఠ్యాంశంలో చేర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు. ఆ చల్లని తల్లి ఆశీస్సులు ఎప్పుడు రాష్ట్ర ప్రజానీకానికి అలాగే గిరిజన ప్రజల కష్టాల్లో శ్రీ మోదకొండమ్మ తల్లి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య, పెంటారావు అనిల్ కుమార్, వెంకట రత్నం, శివబాబు కొండలరావు, కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



శతఘ్ని న్యూస్: రాజమండ్రి పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ని రాజనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.



## సమస్యలపై దృష్టి పెట్టాలి



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, ఐ.పంగిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్వహించిన సమావేశానికి అధికారికంగా జనసేన ఏకైక వార్డు మెంబరు శ్రీమతి కొడమంచిలి నాగమణితో పాటు కొవ్వూరు మండల జనసేన ప్రధాన కార్యదర్శి పెరుగు శివ, జనసేన గ్రామ కార్యదర్శి అయిన పూటి జగదీష్ అధికారికంగా పంచాయతీకి వెళ్ళి గ్రామంలో ఉన్న సమస్యలను తెలియచేసి వెంటనే ఆ సమస్యలపై దృష్టి పెట్టాలని చెప్పడం, అలాగే గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను జనసేన తరుపున గుర్తించి సర్పంచ్ కి, కార్యదర్శికి వాట్సాప్ ద్వారా తెలియ చేయటం జరిగింది. ఈ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయటానికి పంచాయతీ నిధులను గత ప్రభుత్వం మంజూరు చేయలేక పోవటం వలన గ్రామంలో సమస్యలు పెరిగిపోయాయని వారు చెప్పటం జరిగింది. అలాగే మన అందరి భవిష్యత్తు కోసం నీతి, నిజాయితీ ఆశయం కోసం గ్రామ పంచాయతీలు అబివృద్దే లక్ష్యంగా మన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ మన పంచాయతీలకు నిధులు మంజూరు చేయగలిగితే ఈ సమస్యలను మీ సమక్షంలో పూర్తి చేయగలం అని వారు చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 09 జూలై 2024






## ఉద్యోగ భద్రత కల్పించాలి

★ జీతాలు ప్రతీ నెల చెల్లించాలి

★ ఎపీ పంచాయతీరాజ్ అవుట్‌సోర్సింగ్ టెక్నికల్ అసిస్టెంట్లు వేడుకోలు

★ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్య తెలియజేయాలి

★ జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ కు వినతి అందజేత

శతఘ్ని న్యూస్: ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, జిల్లా పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ పరిధిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ టెక్నికల్ అసిస్టెంట్లు, సైట్ ఇంజనీర్, కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రతీ నెలా జీతాలు చెల్లించాలని ఎపీ పంచాయతీరాజ్ అవుట్‌సోర్సింగ్ టెక్నికల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ ను కోరారు. ఈ మేరకు సోమవారం జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, పర్యావరణ, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చూపాలని వారు కోరారు. జిల్లా పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ పరిధిలో శ్రీకాకుళం, టెక్కలి, పాలకొండ మూడు డివిజన్లు ఔట్సోర్సింగ్ టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లుకి ఏడాది పాలు జీతాలు చెల్లించలేదని చంద్రమోహన్‌కు వారు వివరించారు. దీంతో ఆర్థికంగా కుటుంబాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. తమ పెండింగ్ జీతాలు చెల్లించి, మిగతా శాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్స్ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల జీతభత్యాలు చెల్లించాలని, మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. మూడు డివిజన్లలో ప్రస్తుతం 75 మంది టెక్నికల్ అసిస్టెంట్, 12 మంది కంప్యూటర్ ఆపరేటర్లు 2010లో ఔట్‌సోర్సింగ్ విధానంలో కలెక్టర్ ద్వారా నియామింపబడినట్టు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 669 మంది పనిచేస్తున్నారు. తాము ఎంజీఎన్ ఆర్ ఈ జీఎస్ మెటీరియల్ కాంపోండెంట్ నిధులలో 3 శాతం పరిపాలన రుసుం నుండి జీతభత్యాలు గత 14 సంవత్సరాలుగా అందుకుంటున్నామని చెప్పారు. తాము ఆప్కస్ ద్వారా ఒక సంవత్సరం పాటు జీతభత్యాలు పొందారు. మాకు 2023 జూన్ నెల నుండి ఇప్పటి వరకు జీతభత్యాలు లేక ఆర్థికంగా కుటుంబాలతో చాలా ఇబ్బందులు పడుతున్నట్టు వివరించారు. మాకు పెండింగ్ జీతాలు చెల్లించి, మిగతా శాఖలో మాదిరిగా ప్రతీ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్‌కు కలసిన వారు అసోసియేషన్ ప్రతినిధులు జి అచ్యుతరావు, టి గోవింద, బి రవికుమార్, మురళీకృష్ణ, అప్పలనాయుడు, లక్ష్మణరావు, రాజు, షన్ముఖరావుతో పాటు సభ్యులు ఉన్నారు.

## స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: పోలవరం, కుక్కునూర్ మండలం, గవర్నమెంట్ హైస్కూలును పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించారు. అనంతరం స్కూల్ బాగ్స్, బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే విద్యార్థుల ఆరోగ్య పరిస్తితితులను, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ లో ఉండే సమస్యలను ప్రిన్సిపాల్ మరియు స్థానిక లీడర్స్ ములిశెట్టి నాగు, యుగేందర్ సమక్షంలో ఎమ్మెల్యేకి లెటర్ ఇవ్వడం జరిగింది.

## నూతన్ కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ కి శుభాకాంక్షలు డా.రవికుమార్ మిడతాన



శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ ని కలిసి అభినందించిన జనసేన పార్టీ జిల్లా నాయకులు డా.రవికుమార్ మిడతాన. జిల్లాలో విద్యారంగా మరియు వైద్యరంగం సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక కల్పనకు మరియు సంక్షేమ వసతి గృహాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ప్రధానమైన సమస్య బొండపిల్లి మండలం గరుడుబిల్లి గ్రామంలో రైల్వే గేట్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, వచ్చే కాలం అనుకూలంగా శానిటేషన్ పై మరియు సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం నియోజకవర్గ నాయకులు జామి మండలం నుంచి గోవింద్, గంట్యాడ మండలం నుంచి కాలి, మోహన్, రాంబాబు, ఏళ్ళరావు, బొండపల్లి మండలం నుంచి వెంకటేష్, నాయడు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లిన 68వ వార్డు అధ్యక్షురాలు మాక షాలిని



శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం, 68వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి మాక షాలిని ఆధ్వర్యంలో అక్కిరెడ్డిపాలెం రైల్వేట్రాక్ వద్ద నివసిస్తున్న సుమారు 300 కుటుంబాలకు సంబందించి త్రాగు నీటి సమస్యను గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేస్తూ వారి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం గాజువాక జోనల్(జివిఎంసి-6) కమిషనర్ పి.సింహాచలంకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాద అరుణ కుమారి, గుర్రాల చిన్న, సుంకర శంకర్ వెంకీ, సాయి, రైల్వేట్రాక్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై వినతినిచ్చిన తీగల చంద్రశేఖర్



శతఘ్ని న్యూస్: నెల్లూరు, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా, మౌళిక వసతుల కల్పన అస్తవ్యస్థంగా ఉందని పలు ప్రాంతాల్లో ప్రజలకు మంచినీటి బదులు ఉప్పు నీరు సరఫరా చేస్తున్నారని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు తెలియచేశారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులతో కలసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా చిట్టమూరు మండల పరిధిలోని మల్లాం దళితవాడలో త్రాగునీరు సక్రమంగా సరఫరా చేయడం లేదని ఆ గ్రామానికి చెందిన గ్రామస్తులు అనేక పర్యాయాలు నిరసన కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. త్రాగునీటి సరఫరా చేసే అవకాశం ఉన్నప్పటికీ అక్కడ తాగునీటి సరఫరా సక్రమంగా నిర్వహించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్ గ్రామాల్లో త్రాగునీటి సరఫరా, అలాగే మౌళిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని మల్లాం గ్రామస్తులు తెలిపిన సమస్యను వెంటనే పరిష్కరించాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ను ఆదేశించారు.

## ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణని కలిసిన జనసేన నాయకులు


శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 09 జూలై 2024




## మండల కమిటీ సమావేశం

శతఘ్ని న్యూస్: సత్యవేడు నియోజకవర్గం, సత్యవేడు మండలం జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మధనంబెడు, పెద్ద ఈటిపాకం, రాసపాలెం పంచాయతీ నుంచి కొంతమంది పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారు, మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ మాట్లాడుతూ మండల నాయకులు పార్టీని బలపరచండి 2029లో సత్యవేడు నియోజకవర్గంలో జనసేన పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిని నిల్పోబెట్టి గెలిపించుకోవాలి. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, ప్రజలకు మనం ఇచ్చిన హామీలను జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని 100 % పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హేమంత్, ప్రధాన కార్యదర్శి డి.వి.ఎస్.విజయ్ కుమార్, జ్యోతిశ్వర్, మునిశేఖర్, కుమార్, ప్రసన్న కుమార్ కార్యదర్శి వెంకయ్య, అనిల్ కుమార్ సంయుక్త కార్యదర్శి జ్యోతి కుమార్, ధనుష్, పవన్ కుమార్, లీలా ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం: పెంటేల బాలాజి



★ పేదల కల నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు

★ టిడ్కో గృహ లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వ వరం

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, పేదల సొంతింటి కల నిజం చేయటానికి గతంలో ప్రభుత్వం కట్టిన టిడ్కో ఇళ్లను కూడా లబ్ధిదారులకు ఐదేళ్ల కాలంలో అందించలేని దుస్థితి వైసీపీ ప్రభుత్వానిదని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ చంద్రబాబుపై కక్షతో ఆయన హయాంలో శ్రీకారం చుట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా పాడుపెట్టారని, గత ప్రభుత్వ హయాంలోనే దాదాపుగా పూర్తయిన ఇళ్ల నిర్మాణాలను కూడా అసంపూర్తిగా వదిలేశారని మండిపడ్డారు. పట్టణ పేదలకు పక్కా ఇళ్లు అందించాలన్న లక్ష్యంతో టీడీపీ ప్రభుత్వం టిడ్కో ఇళ్ల నిర్మాణా శ్రీకారం చుట్టిందని, దాదాపు 6 లక్షల ఇళ్ల నిర్మాణపు పనులు చేపట్టిందని తెలిపారు. గత ఎన్నికల సమయానికి టీడీపీ ప్రభుత్వ హయాంలోనే దాదాపు 2.70 లక్షల ఇళ్ల నిర్మాణం దాదాపుగా పూర్తయిందని గుర్తు చేశారు. వీటితో పాటు వైకాపా ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాన్ని సకాలంలో పూర్తిచేయకపోగా.. కాంట్రాక్టర్లకు బిల్లులూ చెల్లించలేదన్నారు. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వంలో ఇళ్లు కట్టినవారికి ఇప్పటివరకు బిల్లులివ్వలేదంటే పేదల పట్ల ఆ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఏపాటిదో అర్ధం అవుతుందన్నారు.

★ టిడ్కో గృహ లబ్ధిదారులకు మంచిరోజులు

కూటమి ప్రభుత్వంలో టిడ్కో గృహ లబ్ధిదారులకు మంచిరోజులు రానున్నాయని వెల్లడించారు. లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించటంతో పాటు, మిగిలిన గృహాలను సైతం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించటానికి ప్రభుత్వం ముందడుగు వేసిందని వల్లడించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణానికి వైసీపీ ప్రభుత్వంలో ఏర్పడిన అడ్డంకులు ఒక్కొక్కటిగా తొలగిపోతున్నట్లు  పేర్కొన్నారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లపై రివర్స్ టెండరింగ్ నిర్వహించడం, తెచ్చిన అప్పుల్ని వేరే అవసరాలకు మళ్లిస్తోందనే భావనతో అప్పట్లో రుణాలిచ్చేందుకు హడ్కో, బ్యాంకులు, ఇతర వాణిజ్య సంస్థలు ఆసక్తి చూపలేదన్నారు. రుణానికి గ్యారంటీ ఇస్తామని ప్రభుత్వం చెప్పినా సమ్మతించలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. తాజాగా రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన వెంటనే టిడ్కో ఇళ్ల పూర్తికి రుణం అందించేందుకు హడ్కో సానుకూలత వ్యక్తంచేసిందని దీంతో మిగిలిన టిడ్కో గృహ నిర్మాణలు కూడా శరవేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయనున్నారని వెల్లడించారు. చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే వైసీపీ ప్రభుత్వంలో పేదల ఇళ్లకు గ్రహణం పట్టిందన్నారు.

